01ATP30F_01ATP30F.qxd 30-04-2023 PM 11:11 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 01 మే 2023 పేజీలు : 04

అవినీతితో పోలీస్ శాఖకు మచ్చతెస్తే కఠిన చర్యలు

-మట్కా, క్రికెట్ బెట్టింగ్ తావు ఉండరాదు -ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:

అవినీతికి పాల్పడి పోలీస్ వ్యవస్థకు మచ్చతెచ్చేలా వ్యవహరిస్తూ, సంఘ విద్రోహక శక్తుల ఊతమిచ్చే సిబ్బందిని ఉపేక్షించేదిలేదని, కఠినచర్యలు తీసుకోవడంలో వెనుకాడబోనని ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం నెలవారి నేర సమీక్షలో భాగంగా కాన్ఫరెన్స్ హాలులో సిఐ, ఆ పైస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఒక సంవత్సరంలో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో విధుల్లో బద్ధకం వీడి సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సిబ్బంది ఖచ్చితంగా తాము పని చేసేచోటే నివాసముండి విధులు నిర్వర్తించాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సిసి నెంబర్లు త్వరగా వచ్చేలా చూడాలని, ప్రతి స్టేషన్ పరిధిలో కేసుల యొక్క వివరాలను, అవి ఏఏ స్థాయిలో ఉన్నాయి, కొన్ని కేసుల యొక్క పూర్వాపరాలను ఆరా తీశారు. గ్రేవ్ కేసులు వీగిపోకుండా తప్పనిసరిగా నిందితులకు శిక్షపడేలా వ్యవహరించాలని, సైబర్ క్రైంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత పోర్టల్‌ల్లో ఇన్ఫర్మేషన్ అప్‌లోడ్ చేసి కేసులను త్వరగా డిటెక్ట్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. నాన్‌బేయిల్ వారెంట్లను ఎగ్జిక్యూట్ చేసి, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్ల విషయంలో కలెక్టర్‌కు విన్నవించి ప్రొసిడింగ్స్ తీసుకొనిపబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా కోర్టుల్లో విత్‌డ్రా కోసం ఫైల్ చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.డి.లు తప్పనిసరిగా రాయలని, లాకప్‌గదులు క్లియర్‌గా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో తగుసూచికలు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్యాక్షన్,సమస్యాత్మక ప్రాంతాల్లో చిన్నసమస్యలు సైతం తలెత్తకుండా చూడాలన్నారు. స్థానిక రాజకీయ నాయకుల మీడియా సమావేశాల సారాంశాలపై కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ చలానాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వీలైనంత వరకు ఈ చలాన విధించిన అపరధ రుసుమును వసూళ్ళు చేయాలన్నారు. మహిళా పోలీసుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఫోర్స్‌మెంట్ పెంచాలన్నారు. ప్రాపర్టీ, భూ వివాదాలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిధి దాటి వ్యవహరించకుండా చూడాలన్నారు. జిల్లాలోమట్కా, క్రికెట్ బెట్టింగ్‌లకు తావుండరాదని, క్రింద స్థాయి మట్కాబీటర్ నుండి నిర్వాహకుల వరకు ఎవరీ వదలొద్దన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘాఉంచాలని, మే 13న జరిగే మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలని, సమస్యలకు సత్వర పరిష్కరం చూపాలన్నారు. స్పందన సమస్యలపై ప్రాపర్‌గా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వాటి నియంత్రణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. న్యాయశాఖ, రెవెన్యూ, వైద్య మరియు ఇతర ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పితో పాటు అదనపు ఎస్పి కె.వి.రామకృష్ణప్రసాద్, జిల్లా పోలీస్ లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిఎస్‌పిలు భవ్యకిషోర్, టి.డి.యశ్వంత్, హుసేన్ పీరా, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, జిల్లాలోని సిఐలు, ఆర్ఐ(అడిమన్), మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌వైపే ప్రజల మొగ్గు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

- అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు
- మూడు రోజుల వ్యవధిలోనే కోటి మందికిపైగా మిస్డ్ కాల్స్‌తో జగనన్నకు మద్దతు
- ప్రజలు మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నారు
- ప్రతిపక్షాలు అపద్దాలు మాని అభివృద్ధికి సహకరించాలి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

కదిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలందరూ జగన్‌వైపే మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏ ఒక్కరిని పలకరించిన మా నమ్మకం జగనన్నే అంటున్నారని తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అన్న మెగా సర్వే కార్యక్రమంలో మూడు రోజుల వ్యవధిలోనే కోటి మందికిపైగా మిస్డ్ కాల్ ఇచ్చి జగన్‌కు మద్దతు తెలిపారన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కని విని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. సచివాలయ, వాలెంటరీ వ్యవస్థను తీసుకొచ్చి దాదాపు 4 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. రాష్ట్రం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గం 7వ స్థానంలో ఉందన్నారు. జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి కార్యక్రమాలు మానుకుని అపద్దాలు మాని అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు, ఏ ఒక్క మంచి పని చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను అన్ని రకాలుగా నిండా ముంచేశారని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తున్న జగన్ సర్కారుపై ఇష్టాను సారంగా విమర్శలు గుప్పిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని, వచ్చే రోజుల్లో మరోసారి చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

జగనాసురుడు-అవినీతి, నేరాల రాక్షసుడు

- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

మాట్లాడుతున్న బికె, పల్లె

పెనుకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

జగనాసురుడు అవినీతి నేరాల రాక్షసుడు అని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ధ్వజమెత్తారు. పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జగన్ ఒక చాకచక్కమైన క్రిమినల్, తనతో ఉన్న వారిని ప్రలోభ పెట్టి తరువాత వారి చేత తన చేతికి మట్టి అంటకుండా నేరాలు చేయించి చేతులు దులుపుకుంటాడు అని విమర్శించారు. 2019 ఎన్నికలు వచ్చే సరికి సొంత బాబాయిని హతమార్చి మరీ తన సంకల్ప యాత్రకి నాంది పలికి తనకు శవరాజకీయాలలో ఉన్న నేర్పును మరోసారి బయటపెట్టాడు. తన స్వార్థ ప్రయోజనాల కోసం కుటుంబాన్ని సైతం బలిచేశాడు. వివేకానందరెడ్డి కేసులో నింధజుతులే దీనికి ఒక ఉదాహరణ అని అన్నారు. సాక్షి పత్రిక వివేకానందరెడ్డి గుండెపోటుతో మరణించారు అని చెప్పిన తరువాత దానిని మసిపూసి మారేడుకాయ చేసి నారాసుర రక్త చరిత్రగా వర్ణించి టీడీపీపై బురదజల్లే ప్రయత్నం కూడా చేశారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక, తన బాబాయ్ హత్య కేసు విచారణ సిబిఐకి ఇవ్వాలని వేసిన పిటీషన్‌ని కూడా ఉపసంహరించుకున్నాడు. అప్పటి నుంచి జగన్ నిజస్వరూపం నెమ్మదిగా బయటకు రాసాగింది. గుండెపోటు అనే కథలు అల్లి తన స్వార్థం కోసం సొంత బాబాయిని కిరాతకంగా చంపించిన నిజాన్ని కప్పేయాలని చూశాడన్నారు. ఇప్పుడు సిబిఐ ఈ హత్య వెనుక జగన్, ఆయన భార్య భారతి హస్తం ఎంత ఉంది అనే కోణంలో కూడా విచారణ చేస్తోంది అన్నారు. వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యేలు, ఎంపిలపై సుమారు 408కిపైగా క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. జగన్ ఇంకొక 12 మందిపై అధజకార దుర్వినియోగం, అక్రమ సంపాదన పేరుతో మొత్తం 11 చార్జి షీట్లు, సిబిఐ రిజిస్టర్ చేసింది. సీబిఐ జగన్ అక్రమాస్తులు 4300 0 కోట్లు అని వెలకట్టగా , ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం 510 కోట్ల ఆస్తి అని మాత్రమే చూపించారన్నారు. అయినప్పటికీ, జగన్ ఒక్కడి ఆస్తుల విలువ దేశంలోని 20 రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆస్తులకు సరిసాటి అని వివరించారు. ప్రస్తుత వైఎస్ఆర్‌సిపి ప్రస్తుతం ఒక్కొ ఏడాది సుమారు 10 కోట్లకుపైగా ప్రజాధనాన్ని కోర్ట్ మెట్టెక్కడానికి లాయర్ల ఫీజు రూపంలో ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ వ్యాయవాదులుండగా, వారికి వేతనాలు అందిస్తుండగా మరి ఈ అదనపు ఖర్చు ఎవరి తరుపున వకాల్తా పుచ్చుకున్నందుకు..? నిరంజన్‌రెడ్డి, దుశ్యంత్ దవే, హరీష్ సాల్వే, అభిషేక్ మను సింగ్వి, ముకుల్ రోహ్తగి వంటి ఘనాపాటి న్యాయ వాధులను తన వ్యక్తిగత కేసుల కోసం రంగంలోకి దింపారన్నారు.

భూ మాఫియా :

విశాఖపట్నంలో వేల ఎకరాల భూమిని ఆక్రమించి, అమరావతిలో వెయ్యికిపైగా ఎకరాల భూమిని దారిమళ్లించి, తాను పుట్టిన రాయలసీమలో కూడా లేపాక్షి భూ దందా ద్వారా జగన్ ఎవరిని విడిచిపెట్టింది లేదు అని ఆరోపించారు. గత నాలుగేళ్లలో జగన్ ప్రేరణతో ప్రతి నియోజకవర్గంలోను, ప్రతి మండలంలోను కొత్త భూ బకాసురులు పుట్టుకొస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి ఏర్పేడు, రేణిగుంట, శ్రీకాళహస్తి ప్రాంతాలలో 1000కిపైగా ఎకరాలను ఆక్రమించుకున్నారని వారు వివరించారు. ఎమ్మెల్యే అమర్‌నాథ్ అనకాపల్లి, కశింకోట మండలంలోని విస్పన్నపేట గ్రామంలో 300కిపైగా ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారు. మార్టూరు గ్రామంలో ఈయనగారి క్వారీ మైనింగ్ అరాచకాల గురించి తెలియని వారు లేరు అని అన్నారు.

లిక్కర్ మాఫియా :

జూన్ 2019 జగన్ సాగించిన పాలనలో గవర్నమెంట్ లెక్కల ప్రకారం 92,240 కోట్లరూపాయల మద్యం విక్రయించారని చెప్పారు. కానీ అనధికారిక లెక్కల ప్రకారం 1,22,000 కోట్ల రూపాయలకుపైగా మద్యాన్ని విక్రయించి తన జేబు నింపుకున్నాడు జగన్ అని ఆరోపించారు. మూడున్నరేళ్ల పాలనలో మద్యం కొనుగోళ్లు విక్రయాల ద్వారా జగన్ సుమారు 41,000 కోట్ల మేర క మిషన్లు రాబట్టాడు. జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేసుకున్న మద్యం కాంట్రాక్టులను రద్దు చేసి నాసిరకం మద్యాన్ని తన బినామీల డిస్టిల్లరీల ద్వారా అందేలా చేసి, వేల కోట్లు ప్రజల వద్ద నుంచి వసూలు చేశారన్నారు. మద్యపాన నిషేదం అని మటిచ్చిన జగన్, మాటతప్పడమే కాక అడ్డు అదుపు లేని అడ్డగోలు ధరలకు రాష్ట్రంలో మద్యం క్రయవిక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారుల కారణంగా నేడు రాష్ట్రంలో నేరాలు సంఖ్యా గణనీయంగా పెరుగుతూనే ఉంది. పశ్చిమ గోదావరి జిల్లాలోని జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యం సేవించి సుమారు 16 మంది ప్రాణాలు కోల్పోయారు. బాపట్ల జిల్లాలోని రేపల్లె మండలంలో ప్రభుత్వ మద్యం దుకాణంలో అమ్మిన కల్తీ మద్యం ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. ఆ మద్యం సేవించి ఆరుగురి పరిస్థితి విషమంగా మారింది అని వారు అన్నారు.

మైనింగ్ మాఫియా :

నాలుగేళ్ల వైఎస్ఆర్‌సిపి పాలనలో టన్ను ఇసుక రేట్ సుమారు 400 శాతం పెరిగింది. కేవలం 2019లో వైఎస్ఆర్‌సిపి ఇసుక విధానాలను స్పష్టం చేయకపోవడం వల్ల భావన నిర్మాణం రంగం తీవ్రంగా దెబ్బతింది. దీనికి పర్యవసానంగా 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు తమ ఉపాధిని కోల్పోవడమే కాక నాలుగు నెలల కాలంలో సుమారు 60 మంది కార్మికులు ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారు. నాలుగేళ్ల జగన్‌పాలనలో ఇసుక నిబంధనలు మూడు సార్లు మార్చి తన బినామీలకు రాష్ట్రంలోని ఇసుకను మొత్తాన్ని యథేచ్ఛగా తవ్వుకునేందుకు అనుమతులు జారీ చేశారు అని వివరించారు. ఏపిఎండిసి రాష్ట్రంలోని 384 ఇసుక ర్యాంపులను జేపి పవర్ వెంచర్స్‌కు కట్టబెట్టింది. ఆ సంస్థ తమకు అనుకూలంగా లాభాలు తెచ్చిపెట్టే 134 సైట్లను మాత్రమే ఎంచుకుని ఇసుక కృత్రిమ కొరత సృష్టించారు. అని వారు విమర్శించారు.

రైతు ద్రోహి :

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి వ్యవసాయ కుటుంబంపై ఉన్న సగటు రుణ భారం రూ.2.45 లక్షలు కాగా, జాతీయ సగటు 75,000. వైఎస్ఆర్‌సిపి హయాంలో మూడేళ్లలో 3115 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2019లో 1029, 2020లో 1012, 2021లో 1065 కేసులతో ఈ మరణాల సంఖ్య క్రమేసి పెరుగుతోంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మన దేశంలోనే మూడో స్థానంలో నిలిచిందని వారు లెక్కలు చెప్పారు. అపద్దపు, తప్పుడు హామీలతో ప్రజలకు మోసం-సొంతతల్లి, చెల్లికి కూడా మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని బిసి వర్గాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన జగన్ బిసిలకు 56 ఖాళీ కార్పోరేషన్లు ఇచ్చి వాటికి నిధులు ఇవ్వకుండా చేసి వారిని అతి దారుణంగా మోసం చేశాడు. జగన్ రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే కాకుండా తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశాడు. సొంత తల్లికి, చెల్లెలికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఎం న్యాయం చేస్తాడు..? అని వారు ప్రశ్నించారు.

శ్రీవారిని దర్శించుకున్న నూతన డిఎస్‌పి

డిఎస్‌పి దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు మురళీస్వామి, డిఎస్‌పి దంపతులకు ఆలయం చిత్రపటం అందచేస్తున్న చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తాడిపత్రి నూతన డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన సిఎం గంగయ్య కుటుంబసమేతంగా ఆదివారం పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, ఇఒ, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. వారిని ఆలయ అర్చకులు మురళిస్వామి ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేసి ఆలయ శిల్పసంపద, ఆలయ విశిష్టత గురించి తెలియచేశారు. అనంతరం నూతన డిఎస్‌పికి శాలువా కప్పి ఆలయ చిత్రపటం అందచేసి ఆయన సతీమణికి అమ్మవారి యొక్క పసుపుకుంకుమ చీర అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ఆనందరావు, రూరల్ సిఐ చిన్నపెద్దయ్య, పోలీసు సిబ్బంది, ఆలయ ఇఒ సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు నాగిశెట్టి సంజన్న, కనకాద్రి లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

జానపద సాహిత్య ప్రేమికుడు కృష్ణారెడ్డి - సభలో వక్తలు వెల్లడి

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

జానపద సాహిత్యంలో గ్రామీణ ప్రజల జీవితం, సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబిస్తుంటాయని, మంచి సంస్కృతి సమాజ ఉన్నతికి కారణం అవుతుందని వక్తలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ నిర్వహణలో ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి రచించిన తొమ్మిది గ్రంథాలను ఈ రోజు ఉదయం 10 గంటలకు స్థానిక ఎన్జీఓ హోంలో అరసం అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు బి.ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ అధ్యక్షులు ఆచార్య వై.వెంకటరామిరెడ్డి, కృష్ణదేవ విశ్వవిద్యా లయం పూర్వ ఉపకులపతి ఆచార్య కాడ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆచార్య వై.వెంకటరామిరెడ్డి ప్రసంగిస్తూ ఇంజ నీరింగ్ విద్య మెడిసిన్ విద్య మాత్రమే గొప్ప విద్యలు కాదని మన సంస్కృ తిని జానపద కళా సాహిత్యాన్ని తెలియజేసే జానపద సాహిత్య కూడా గొప్పదేనన్నారు. భావితరాలకు మన యొక్క సంస్కృతి సంప్రదా యాలను అందించాలన్నారు. ఆచార్య కాడ రామకృష్ణారెడ్డ ప్రసంగిస్తూ చిగిచెర్ల కృష్ణారె డ్డి గ్రంథాలయ పరిశోధకులకు అలాగే సాహ్యి ప్రేమికులకు ఎంతగానో ఉప యోగపడుతా యన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి ప్రసంగిస్తూ మరుగున పడిపోతున్న మన సంస్కృతి సంప్రదా యాలను జానపద కళను వెలుగులోకి తీసుకోవడంలో చిగిచెర్ల కృష్ణారెడ్డి కృషి అభినం దనీయమన్నారు. డా.శాంతి నారాయణ ప్రసంగిస్తూ చతుర్వేదా లతో సమా నం జానపద సాహిత్యం అని కొనియాడారు. ఏలూరు యంగన్న మాట్లా డు తూ.. కృష్ణారెడ్డి రచనలలో ప్రజల జీవితం ప్రతిబింబి స్తుందన్నారు. ఆచార్య చిగిచెర్ల కృ ష్ణారెడ్డి ప్రసంగిస్తూ అనంతపురం జిల్లా వాసిగా ఈ జిల్లా బిడ్డగా ఈ జిల్లా సాహిత్యాన్ని ఈ జిల్లా కళా వైభవాన్ని తెలుగు సాహిత్యా నికి అందించాలని తపనతోనే తొమ్మిది గ్రంథాలను రచించాను అన్నారు. తొమ్మిది గ్రంథాలను డా.హేమా మాలిని, డాక్టర్ కె.నాగేశ్వరాచారి, పి.వెంక టేశ్వర ప్రసాద్ పుస్తకాల ఔనత్యం గురించి పుస్తకాలలోని సారాంశాన్ని క్షుణ్ణంగా సభికు లకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో తూము చెర్ల రాజారాం అరసం అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న డాక్టర్ సి.వెంకటరామిరెడ్డి, డాక్టర్ తన్నీరు నా గేంద్ర కంబదూరు షేక్ నబి రసూల్ షేక్ రియాజుద్దీన్ ఆకుపచ్చ వెంకటే ష లు, డాక్టర్ డి.అనితమ్మ, డాక్టర్ వి.అనిత, దాసరి ఆదినారాయణ, హేమం తరా జు, చెట్ల ఈరన్న, ఆశావాది, జగ్జీవన్ టివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిగిచెర్ల కృష్ణారెడ్డి రాసిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కర్ణాటక ఎన్నికలు ప్రచారంలో నీలకంఠాపురం రఘువీరారెడ్డి

కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న దృశ్యం, కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటకలోని సిరా నియోజకవర్గంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిబి.జయచంద్ర గెలుపు కోసం ఆదివారం ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ యాదవ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రఘువీరారెడ్డి, తెలంగాణ మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఈ కార్యక్రమానికి సిరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున యాదవ సోదరులు హాజరయ్యారు.

మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలంగాణ మాజీ ఎంపి అంజన్ కుమార్‌లు మాట్లాడుకుంటున్న దృశ్యం

బదిలీ అయిన డిఎస్‌పిలకు సన్మానం

పుట్టపర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డిఎస్‌పిల సాధారణ బదిలీల్లో జిల్లా పరిధిలో పని చేస్తున్న కదిరి డిఎస్‌పి భవ్య కిషోర్, పుట్టపర్తి డిఎస్‌పి టి.డి.యశ్వంత్‌లు ఇతర ప్రాంతాలకు బదిలీ కావడంతో జిల్లా పోలీస్ కార్యాల యం నందు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్‌పిలుగా జిల్లాలో విధి నిర్వహణలో వారి యొక్క అనుభవాలను తోటి అధికారుల సహాయ సహకారా లను ఇతర అధికారులు, సిబ్బందితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె.వి.రామకృష్ణ ప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్ పీరా, ఎస్‌బి సిఐ రవీందర్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి, ఇతర సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ అయిన డిఎస్‌పిలను సన్మానిస్తున్న దృశ్యం

02ATP30_02ATP30.qxd 30-04-2023 PM 11:09 Page 1

వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

ప్రత్యేక అలంకరణలో శ్రీవీర బ్రహ్మేంద్రస్వామి

హిందూపురం టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుతల్లి సర్కిల్‌లో వెలసిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం 20వ వార్షికోత్సవం, స్వామివారు జీవసమాధి చెంది 330 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆరాధనోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. హిందూపురం విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్వామి వారి మూలవిరాట్టుకు విశేషపూజలు నిర్వహించారు. దీంతో పాటు ఆలయంలో దేవతామూర్తుల ప్రీత్యర్థం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి సాయంత్రం పట్టణ వీధుల్లో స్వామివారి పల్లకి ఉత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గంగాధచారారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కుమారాచారి, గౌరవాధ్యక్షులు రమేష్, కోశాధికారి మంజునాథ్, గోపాలాచారి, విశ్వనాథాచారి, ధరే ంద్ర, ప్రవీణ్, శంకర్, విశ్వనాథ్, శ్రీమంతుల బాలాజీ, సుమిత్‌ఆచారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

జాబిలికి మిస్టర్ ఎక్సలెన్సీ అవార్డు

జాబిలి చాంద్‌బాషా ఫైల్‌ఫోటో

పెనుకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఇంటర్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అరబ్ ఆధార్ సాహజతీ సామాజిక వేత్త జాబిలి చాంద్‌బాషాకి మిస్టర్ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం చేశారు. జాబిలి 20 ఏళ్లుగా చేస్తున్న సాహితీ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి సాలన్ ఆఫ్ రిటరరీ అండ్ కల్చరల్ హీమ్స్ డైరెక్టర్ డాక్టర్ హమన్ అబు జైద్, గుడ్ సమారిటన్ థియోలాజికల్ చైర్మన్ డాక్టర్ అడే హెరాల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో జాబిలికి అంతర్జాల వేదిక ద్వారా మిస్టర్ ఎక ్సలెన్సీ అవార్డును అందించారు. ఉపాధ్యాయుడు, కవి, రచయిత, సామాజిక సేవా కార్యకర్తైన జాబిలి చాంద్ బాషా మత సామరస్యం, దేశ భక్తి, పర్యావరణ పరిరక్షణ విషయాలపై అనేక సామాజిక అవగాహన కార్యక్రమాలు, రాష్ట్ర జాతీయ స్థాయిలో సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులలోను యువకులలోను సామాజిక, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందింప జేస్తున్నారు.

ఘనంగా శ్రీవాసవిమాత జయంతి

విశేష అలంకరణలో శ్రీకన్యకాపరమేశ్వరి, ఆర్యవైశ్యుల బైకుర్యాలీ దృశ్యం

హిందూపురం టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

జగన్మాత, ఆర్యవైశ్యుల ఇలవేలుపు, శ్రీవాసవికన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు ఆదివారం కన్నులపండువగా జరిగాయి. అమ్మవారి మూలవిరాట్టుకు బంగారు, వజ్రాలతో కూడి చీరను అలంకరించి ప్రత్యేక పుష్పాలతో కొలువుతీర్చారు. వేదమంత్రాల పఠనం తదుపరి ఆర్యవైశ్యులు పట్టణంలో బైకుర్యాలీ నిర్వహించారు. సాయంత్రం పట్టణ ప్రధాన వీధుల్లో అమ్మవారి పూలపల్లకి ఊరేగింపు జరిగింది. భారీ వేషదారణతో కూడిన బొమ్మలు, డోలు, తప్పెట్లు, కోలాట భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నులపండువగా వాల్మీకిమహర్షి విగ్రహప్రతిష్ఠ

జ్యోతులతో ఊరేగింపుగా వస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

చిలమత్తూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలంలోని కోడూరు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమానికి వాల్మీకి సేవాదళ్ వ్యవస్థాపకులు, టిడిపి పార్లమెంట్ కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, పురం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర కమిటీసభ్యులు చంద్రతో పాటు మరికొందరు జిల్లా, తాలూకా, మండల స్థాయి సంఘం నాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి గొప్పతనాన్ని కొనియాడారు. సమాజంలో ఇతర సామాజిక వర్గాలకు తోడుగా సహాయ సహకారాలు అందిస్తూ సమాజ ప్రగతితో పాటు పేదలకు సేవా చేయాలని సంఘం సభ్యులకు అంబిక పిలుపునిచ్చారు. జ్యోతుల ఊరేగింపు నిర్వహించిన మహిళలు వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, సభ్యులు, కులస్తులతో పాటు వివిధ రాజకీయపార్టీలకు చెందిన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవాసవిమాత గ్రామోత్సవం

చిలమత్తూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

వాసవిమాతను ఊరేగిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవిమాత జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వెండిపల్లకిలో శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మెయిన్‌రోడ్డు మీదుగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు అమ్మవారి రథం ముందు గీతాలాపన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన

గుడిబండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో శ్రీ వీరబహ్మేంద్రస్వామి జీవ సమాధి అయిన రోజు సందర్భంగా ఆదివారం వీర బ్రహ్మేంద్ర స్వామి భక్తులు స్వామివారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భజన మండలి సభ్యులు భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజల మండలి సభ్యులు మంజన్న, నరసమ్మ, రేణుకమ్మ, లక్ష్మమ్మ, ఈరమ్మ, అనసూయమ్మ, లక్ష్మమ్మ, రత్నమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయండి

గుడిబండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

బాలేపల్లి రాజు

మడకశిర పట్టణం బాలాజీ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్వహించే కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని టిఎన్‌టియుసి అధ్యక్షులు బాలేపల్లి రాజు కోరారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర ంయలో మడకశిర బాలాజీ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మే 1 సోమవారం 11 గంటలకు కార్మిక దినోత్సవాన్ని నిర్వహిజస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి హాజరవుతారని కావున నియోజకవర్గంలోని కార్మికులు పాల్గొని కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధిపై వైసీపీ నేతలకు సెల్ఫీ ఛాలెంజ్

అభివృద్ధి చేసిన చిత్రాలను చూపిస్తున్న దృశ్యం

రొద్దం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తురకలాపట్నం గ్రామ అభివృద్ధిపై వైసీపీ నేతలకు సెల్ఫీ చాలెంజ్ విసిరిన గ్రామ టిడిపి నాయకులు. టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారి హయాంలో బి.కె.పార్థసారధి జిల్లా పరిషత్ చైర్మెన్‌గా,ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తురకలాపట్నం గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సజీవ సాక్షాలు ఈ చిత్రాలు అని టిడిపి నాయకులు తెలిపారు.

ఇదేం కర్మ మన రాష్ట్రానికి

రొద్దం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

సత్యసాయి జిల్లా స్థానిక పంచాయితీ పరిధి కంచిసముద్రం గ్రామంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు అందులో బాగంగా సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థ సారధి అధేశాల మేరకు నాయ కులు గ్రామ మాజీ సర్పంచ్ హనుమంత రాయప్ప,డీలర్ రామంజి, కె.అనిల్, కె.అశోక్,చిలకల రామంజి,ఈడిగ రామంజి,వడ్డే సుబ్బ రాయుడు, పావగడ అంజినప్ప,హెచ్.నరసింహులు,చైర్మెన్ నరసింహులు, కె.పి. అంజినప్ప, కె.కె.హరిక్రిష్ణ, హెచ్.గోవిందు,హెచ్.బాలాజి, లక్ష్మినరసింహ, నరసింహమూర్తి, గంగాధర్, గోపాల్,వడ్డే ముత్యాలు, గంగాద్రి, ఇ.గోపాల్, రమేష్, అంజి నేయులు,కె.రామాంజనేయులు,చిన్న మద్దిలేటి,మాల నారాయణ, కె.రాజగోపాల్ మరాయు తురకలపట్నం గ్రామ నాయకులు జి.శ్రీరాయులు, ఈడిగ మెకానిక్ నరసింహులు తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల గురించి వివరించడం జరిగింది.

ఆలయ నిర్మాణం ప్రారంభం

రొద్దం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

శిల్పాలను ఉరేగిస్తున్న దృశ్యం

రొద్దంలోని రొద్దకాంబ దేవి ఆలయం పునః నిర్మాణంలో భాగంగా ఆదివారం తెల్లవారు జామున బ్రహ్మాది మూర్తమున 4 నుండి 5 గంటల 14 నిమిషాలలో గర్భగుడి నిర్మాణం కోసం మొదటి వరుస గ్రానైట్ రాయి శిల్పాలను నిర్మాణం చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గుడి కాపులు గ్రామ భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతర ం గ్రామ పుర వీదుల గుండా డప్పుల వాయుద్యాలతో శిల్పాలను ఉరేగించారు.

మన్‌కీబాత్‌ను వీక్షించిన భాజాపా నాయకులు

మడకశిర టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించిన మన్‌కీబాత్‌ను కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ యస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఇందులో భాగంగా బూత్ నెంబర్ 178లో ప్రజలతో నిత్యం సంభాషిస్తూ జన హృదయాలను గెలుచుకోవాలని తంపుతో ప్రధాని మోదీ 2014 అక్టోబర్ 3న చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం నేటికీ 100వ ఎపిసోడ్‌ను పూర్తి చేసుకొందని కిసాన్ మోర్చా రాయలసీమ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర కిసాన్ మోర్చా రైతులతో కలిసి మంకీబాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చిదానందనాయుడు సీనియర్ నాయకులు కెవి.ఆర్.గుప్తా, మండలం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులు బాణుదాస్, మఠం లక్ష్మీనారాయణ, పెన్నప్ప, నారాయణ, ప్రభు, తిప్పన్న, శ్రీధర్‌రెడ్డి, ఆంజినేయులు మహిళ కార్యకర్తలు రత్నమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

- సూదుల కుంట శివప్రసాద్

పావగడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

2023 మే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్తానాలు సాధించి భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర రైతు మోర్చ నాయకుడు సూదులకుంట శివప్రసాద్ ధీమా వ్యక్త పరిచారు. ఆదివారం పావగడ నియోజకవర్గంలోని బిజెపి అభ్యర్థి కృష్ణానాయక్ తరుపున ఎన్నికల ప్రచారాన్ని చేపట్టి అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా శ్రేయస్సు కోసం, రైతుల శ్రేయస్సు కోసం, పేద బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాల వైపు ఆకర్షితులై ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నదని అందుకే పంజాబ్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఈ సందర్భంగా బిజెపి తాలూకా అధ్యక్షులు రవిశంకర్‌నాయక్, తిరుమణి అరుణ్‌కుమార్, జి.టి.గిరిష్, కడపల కెరె నవీన్, బ్యాదనూర్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి జయంతి

తాడిమర్రి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కన్యకా పరమేశ్వరి దేవిని ఊరేగిస్తున్న దృశ్యం

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతిని స్థానిక ఆర్యవైశ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ఆర్యవైశ్యులతో కలిసి తాడిమర్రి ఆర్య వైశ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన పల్లకిలో వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని ఉంచి గ్రామంలో ఊరేగించారు. వాసవి మాత ఆలయం నుంచి హై స్కూల్ సమీపంలోగల వీరభద్ర స్వామి ఆలయం నుంచి పవిత్ర జలాన్ని కళశాలతో తీసుకొచ్చి మూల విరాట్‌కు అభిషేకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. వాసవిమాత అష్టోత్తరం, మహామంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. పురోహితులు భక్తులకు తీర్థప్రసాదాలు, ఫలపుష్పాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

యువగళం స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- ప్రజల స్పందనను వాస్తవరూపంలోకి తీసుకోవాలి
- పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరాం పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరాం, పాల్గొన్న టిడిపి నాయకులు

బత్తలపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ నియోజకవర్గంలో చేపట్టిన యువగళం పాదయాత్ర ఒక మైల్‌స్టోన్‌గా నిలిచిందని, అదే స్ఫూర్తితో మరింత క్రమశిక్షణతో రాబోయే రోజులలో మందుకు సాగుదామని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో నియోజకవర్గ టిడిపి నాయకులకు ఇంటిగ్రేటెడ్ టెక్నాలజి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన ఆయన మాట్లాడుతూ ఆర్.టి.ఎస్ ప్రోగ్రాం ఒక ప్రత్యేక కారణంతో రూపొందించారన్నారు. దీనిని ప్రతి ఒక నాయకుడు, కార్యకర్త విజయవంతం చేయాలన్నారు. ప్రజలలో ఎటువంటి స్పందన అన్నది ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. అన్ని అంశాలపైనా శిక్షణను ఇస్తారని, పార్టీ శ్రేణులు దీనిని గుర్తెరిగి ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ఆర్ టి ఎస్‌తో పాటు మన టిడిపి, టెలిగ్రామ్ బాట్ తదితర విభాగాలలో నిష్ణాతులైన వారు శిక్షణను ఇస్తారని, దీనిని టిడిపి నాయకులు గమనించాలన్నారు. ఇటీవల నియోజకవర్గంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అన్ని ప్రాంతాల కంటే మన ధర్మవరంలో ఒక మైల్ స్టోన్‌గా నిలిచిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి స్వాగతం పలికారన్నారు. మహిళలు పాదయాత్రకు వచ్చా రంటే ఈ ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత వుందో, ప్రత్యేకించి ఇక్కడి నాయకులపై అర్థం చేసుకోవచ్చునన్నారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్‌చౌదరి, కన్వీనర్లు గోనుగుంట్ల నారాయణరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, లక్ష్మన్న, సురేంద్ర నాయుడు, కమతం కాటమయ్య, చల్లా శ్రీనివాసులు, గోనుగుంట్ల అమర్‌నాథ్ చౌదరి, ప్రభాకర్‌రెడ్డి, బోయపాటి అప్పస్వామి, పురుషోత్తంగౌడ్, గొట్టూరు శ్రీనివాసులు, నాగ భూషణ. చింతపులుసు పెద్దన్న, విజయ్‌చౌదరి, రామాంజ నేయులు, రంగా నాయుడు, జగ్గు, జక్కంపూటి నాగభూషణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గాలి, వానకు నేలకొరిగిన అరటితోట

- రూ. 5లక్షలు నష్టం

నేలకొరిగిన అరటిపంటను చూపిస్తున్న రైతు, నేలకొరిగిన మొక్కజొన్న పంట

బత్తలపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలంలో శనివారం రాత్రి వీచిన గాలి, వానకు చేతికందిన అరటిపంట నేలకొరగగా రూ. 5లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. వివరాలలోకి వెళితే మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామానికి చెందిన రైతు ఎన్. శ్రీనివాసులు తనకున్న మూడు ఎకరాలలో 3600లు అరటి మొక్కలు నాటాడు. మొదటి పంట చేతికందిన దశలో అమ్మకానికి సిద్ధంగా వున్నాడు. అయితే శనివారం రాత్రి వీచిన గాలి, వానకు 2500ల చెట్లు నేలకొరిగాయి. దీంతో పంటనష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. తనకు రూ. 5లక్షల వరకు నష్టం సంభవించిందని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు. అదేవిధంగా గంటాపురం గ్రామానికి చెందిన శ్రీరాములు అనే రైతు తనకున్న 5ఎకరాల పొలంలో మొక్కజొన్న పంట వేశాడు. వర్షము, ఈదురు గాలులకు మరో నెల రోజుల్లో కోత కోయాల్సి వున్న పంట నేలమట్టమైందని రైతు వాపోయాడు. రూ. 1.50లక్ష పెట్టుబడితో సాగు చేయగా మరో నెలరోజుల్లో రూ. 3.50లక్షలు వస్తుందని అంచనా వుండగా ఈదురు గాలులు తన ఆశలపై నీరు చల్లాయని ఆవేధన వ్యక్తం చేశాడు. అయితే ఈదురు గాలులు, వర్షానికి మండలంలో ఎంతమంది రైతులు నష్టపోయింది తెలియాల్సి వుంది.

తెదేపా ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ" కార్యక్రమం

కొత్తచెరువు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఇదేం ఖర్మా కార్యక్రమంలో తెదేపా నాయకులు

మండల కేంద్రమైన కొత్తచెరువులో ఆదివారం తెదేపా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇళ్ళిళ్ళు తిరుగుతూ, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఆ కుటుంబాలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారి సమస్యలను తెలుసుకొని మిస్డ్‌కాల్ రూపంలో మద్దతును కూడగట్టారు. ఈ వైసిపి ప్రభుత్వంలో అరాచకమైన పాలనకు స్వస్తి పలికి 2024లో తెదేపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి కార్యకర్తల నాయకుడు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి సాలక్కగారి శ్రీనివాసులు, కన్వీనర్లు రామకృష్ణ, ఒలిపి శ్రీనివాసులు, పెద్దన్న, నాగమణి, నరసింహులు, మౌలాసాబ్, శ్రీనాథ్, గోపీ పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి మతోన్మాదం అడ్డంకి

- రావణ కాస్‌టం పుస్తక సభలో వక్తలు

మాట్లాడుతున్న సాహితీ స్రవంతి కన్వీనర్

పెనుకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సమాజాభివృద్ధికి మతోన్మాదం అడ్డంకి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బ్రిలియన్స్ హై స్కూల్‌లో సాహితీ స్రవంతి ఆధ్వర ్యంలో జిల్లా కన్వీనర్ హరి అధ్యక్షతన మహాకవి శ్రీశ్రీ 113వ జయంతి సందర్భంగా కవి చౌశా రాసిన రావణ కాష్టం పుస్తక పరిచయ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిజెసివి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల వైపు నిలబడిన ప్రజకవి, శ్రీశ్రీ కవిత్వం సామాజిక చైతన్యం రగిలించి, యువతను ఉత్తేజపరచి సమాజానికి మంచి చేసే విధంగా తయారవుతారన్నారు. కవి చౌశా రాసిన రావణ కాష్టం పుస్తకంలో ప్రస్తుత దేశ పరిస్థితులన్నింటిని ఆకలింపు చేసుకుని సామాన్యులకు సైతం అర్థం అయ్యేలా సరళమైన బాషలో రాశారన్నారు. కవి లౌకిక దృష్టి అభినందనీయమని కొనియాడారు. మత ఛాందస శక్తులను తూర్పారబట్టారు. దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు అధికార పార్టీ చేస్తున్న కుట్రలను నిఘా నేత్రంతో పరిశీలించి, మతోన్మాదం దేశానికి ప్రమాదకరం అని భావించి ఆదే అంశాన్ని వస్తువుగా తీసుకుని 62 కవితలు రాయడం గొప్ప విషయమన్నారు. బాధ్యత గలపౌరులు ఈ మతోన్మాద ఉచ్చులో పడొద్దని అప్రమత్తంగా ఉండాదలని హితవు పలికారు. చౌశా రాసిన రావణ కాష్టం పుస్తకం అందరు చదవాల్సిన అవసరం ఉందని, ప్రజలందరూ ఐక్యంగా మతోన్మాదుల కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవూఫ్, సెడ్స్ బాషా, గణేష్, ఇలియాజ్, బాబా, నరసింహ, తెలుగు అధ్యాపకులు రామన్న, సురేష్, మహబూబ్‌బాషా, వంశీ పాల్గొన్నారు.

బిసిల పార్టీ తెలుగుదేశం

సమావేశంలో మాట్లాడుతున్న సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె పార్థసారధి

రామగిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

బిసిల పార్టీ తెలుగుదేశమని బిసిలందరూ అధిక శాతం టిడిపి వైపే ఉన్నారని సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసారధి, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్యలు అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీహరిపురం గ్రామంలో బిసి సెల్ నాయకుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్రల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ శత జయంతిని గుర్తుకు చేసుకుని ఎన్టీఆర్ అమర్‌రహే టీడీపీ జిందాబాద్ అని నినదించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టీడీపీకి బిసిలే వెన్నముఖ అని, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత నారాల లోకేష్‌లు ఎప్పుడు చెబుతుంటారన్నారు. బిసిలకు సముచిత స్థానం కల్పించి గౌరవం పెరగాలంటే టీడీపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ పాలనలో బిసిలపై దాడులు పెరిగాయని, ఈప్రభుత్వాన్ని గద్దె దించాలంటే బిసిలందరూ ఏకం కావాలన్నారు. ఎన్టీఆర్ టిడిపి పార్టీని ఏర్పాటు చేసినప్పటి నుంచి బిసిలకు రాజ్యాధికారం ఇచ్చారన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌లుగా మొదట బిసిలను గెలిపించిన ఘనత టీడీపీదేనని స్థానిక ఎన్నికలలో బిసిలకు పెద్ద పీట వేసి రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా టిడిపిదే నన్నారు. గ్రామాలలో బిసిలందరూ సమన్వయంతో పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. బిసి కులాలకు గౌరవం మరింతపెరగాలంటే అది టిడిపితోనే సాధ్యమన్నారు. స్థానిక ఎన్నికల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించింది. వైసీపీనే బిసిల ద్రోహి సీఎం జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డె వెంకట్, నాయకులు నరసింహులు, శ్రీధర్, రవీంద్రనాయుడు, నబిరసూల్, యాతం పోతులయ్య, సుధాకర్, వెంకటనారాయణ, రాదాకృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ ద్వారా మన్‌కీబాత్ వీక్షించిన ప్రజలు

మన్‌కీబాత్ వీక్షింపచేస్తున్న బిజెపి నాయకులు సోముల ప్రకాష్

ముదిగుబ్బ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన మన్‌కీబాత్ వందవ ఎపిసోడ్‌ను ప్రజలు టివి, సెల్‌ఫోన్ల ద్వారా వీక్షించారు. ప్రధాని నరేంద్రమోడి మనసులోని మాటలను ప్రజలకు తెలియచేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత, సంబంధిత వృద్ధి వంటి విషయాల్లో మన్‌కీబాత్ సమాజాన్ని, ప్రజలను కార్యోన్ముముఖులను చేస్తుందన్నారు. మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకులు బిల్‌గేట్స్ వందవ ఒపిసోడ్ గురించి తెలిపారు. వందవ ఎపిసోడ్ ప్రసారమవుతున్న సందర్భంగా పలుచోట్ల బిజెపి నాయకులు, కార్యకర్తలు సెల్‌ఫోన్లు, రేడియోల ద్వారా వీక్షింపచేసినట్లు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోముల ప్రకాష్

ఘనంగా మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో పాల్గొన్న యువత

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

అనంతపురం ఆర్ట్స్ కళాశాల డిజిటల్ ఆడిటోరియంలో మన్‌కీ బాద్ 100 వ ఎపిసోడ్ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ప్రగతి పథం యూత్ అసోషి యేషన్ వారు మై గవర్నమెంట్, కేంద్ర సమాచార శాఖ, భారత ప్రభుత్వం, నెహ్రూ యువ కేంద్రం వారితో సంయుక్తంగా నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైగోవ్ అంబాసిడర్ బిసాటి భరత్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్‌కుమార్, డాక్టర్ బాలాజీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రవీణ్‌కుమార్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి శ్రీరాములు నాయక్, రాష్ట్ర సేవ అవార్డు గ్రహీత జయ మారుతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2014 అక్టోబర్ నెల నుంచి ఇప్పటి వరకు క్రమం తప్పకుండా ఆల్ ఇండియా రేడియో, ప్రసార భారతి ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోదీ తన మనసులోని మాటలను దేశ ప్రజలతో పంచుకోవడం జరుగుతుంది. నరేంద్ర మోదీ 100వ మాన్‌కి బాత్ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్, భేటీ బచావో-బేటి పడావో, ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ లోకల్, అజాదికా అమృత్ కాల్ వంటి అంశాలపై ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం తమలో ఎంతో స్ఫూర్తిని నింపిందని, రేడి యో ద్వారా ప్రధాని మాట్లాడుతుంటే తమతో మాట్లాడినట్టు ఉందని యువత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యువనాయకులు తుకారాం, శేషాద్రి, అజయ్, నందిత, దివ్య పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండండి - డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

పామిడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, పామిడి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు లయన్స్‌క్లబ్, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం వడదెబ్బపై ఉచిత హోమియో వైద్యశిభిరాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ వేసవికాలం వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ రోజుకు 5 లీటర్ల నీటిని సేవించాలని తెలిపారు. ఎండలో పనిచేయటం, తిరగటం కారణంగా శరీరంలో నీటి నిష్పత్తి తగ్గిపోయి ఉష్ణోగ్రత పెరిగి మెదడుపై ప్రభావం చూపుతుందని, ఎక్కువగా చిన్నపిల్లలు, ఎండలో పనిచేసే ఉపాది కూలీలు, కార్మికులు వడదెబ్బకు గురవుతున్నారని తెలియజేశారు. వడదెబ్బతో విపరీతమైన నీరసం, నాడీవ్యవస్థ, గెండె వేగంగా కొట్టుకోవటం, వాంతులు, కండరాల నొప్పి, శ్వాస వేగంగా పీల్చు కోవటం, ఫిట్స్ రావటం వంటి లక్షణాలు కనబడుతాయ ంటూ వడదెబ్బకు గురికాకుండా ముందస్తు నివారణ చర్యలను వివరిం చారు. చల్లని నీరు, మజ్జిగ, ఓ ఆర్ఎస్ ద్రావణం, గ్లూకో స్‌నీరు, కొబ్బరినీరు అధికంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య సేవలను అందించిన డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు హో మియో మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్య క్షులు డాక్టర్ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి జయరాంరావు, డైరెక్టర్లు జమీర్ రోషన్, షేక్షావలి, జిల్లా ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షులు నారాయణమూర్తి, స్థానిక అధ్యక్షులు ఉపేంద్ర, ఉపాధ్యక్షులు నల్లయ్య, నాగార్జున, సతీష్‌కుమార్, కోశాధికారి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మందులను పంపిణీ చేస్తున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

మెడికల్ లీవ్‌లో వెళ్లి జీతం డ్రా

- ఇది అనంతపురం నెం.1 ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం తీరు - ఆలస్యంగా గుర్తించి రికవరీ చేసిన డిప్యూటీ డీఈఓ - డీఈఓకు విషయం తెలియకుండా దాచి పెట్టిన వైనం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మెడికల్ లీవ్‌లో వెళ్లినప్పుడు జీతం డ్రా చేయకూడదని ఆ హెచ్‌కంకి తెలుసు. కానీ ఏ మవుతుందిలే అని డ్రాచేయడం గమనార్హం. అనంతపురం పాతూరులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 1 ప్రదానోపాధ్యాయుడు మున్వర్ బాషా తాజాగా మెడికల్ లీవ్‌లో వెళ్లారు. కానీ తన జీతంతోపాటు ఇతర టీచర్లజీతాలు కూడా మంజూరు చేయడం జరిగింది. మెడికల్ లీవ్‌లో ఉన్నప్పుడు జీతాలు మంజూరు చేయకూడదు. ఆయన స్థానంలో ఇన్‌చార్జ్ బాధ్యతలు ఎవరికైనా అప్పగిస్తే వారు జీతాలు మంజూరు చేయవ చ్చు. లేదా సెలవులు వెళ్లిన హెచ్ఎం తిరిగి విధులకు హాజరైనప్పుడు జీతాలు మంజూరు చేయొచ్చు. కానీ ఆ హెచ్ఎం బరితెగించి సెలవు మెడికల్ లీవ్‌లో ఉన్న తన జీతము డ్రా చేసుకోవడం జరిగింది. కాకుండా ఇతర టీచర్ల జీతాలు కూడా మంజూరు చేయడం జరిగింది.

అయితే ఈ విషయం అనంతపురం డి ప్యూటీ డీఈఓ దృష్టికి ఆలస్యంగా వచ్చింది. అందుకు ఆమె స్పందించి ఆ హె చ్ం డ్రా చేసిన జీతాన్ని (సిఎఫ్ఎంఎస్‌లో వెనక్కి కట్టించింది) రికవరీ చేయి ంచింది. కానీ ఆ హెచ్ఎంపై ఎలాంటి శాఖపరమైన చర్యలు తీసుకో కుండా వదిలేయడం గమనార్హం. అయితే ఇప్పటికైనా ఆ హెచ్ఎంపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటారా..? లేదా అన్నది వేచి చూడాల్సిందే.

ఘనంగా కన్యకాపరమేశ్వరీ జయంతోత్సవ వేడుకలు

పామిడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీమత్ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతోత్సవ వేడుకలను ఆదివారం ఆర్యవైశ్యసంఘం, వాసవి మాతృ మండలి సభ్యులు ఘనంగా నిర్వహించారు. కన్యకాపరమేశ్వరీ అమ్మ వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాసవి మాతృమండలి సభ్యులు అభిషేక అర్చనలు చేపట్టి లలిత సహస్రనామ పారాయణం గావించారు. మహిళలు 11 కలశాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి సుగంధ పుష్పాలతో అలంకరించి భక్తి గీతాలాపన, ఖడ్గ మాలలతో స్తుతిస్తూ మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవం జరుపగా వారు చేసిన వాసవి నామ స్మరణ పురువీధుల్లో మారుమ్రోగి ంది. దారిపొడవునా భక్తులు అ మ్మవారిని దర్శించుకుని ఫల పు ష్పాలను సమర్పిస్తూ పూజలు చే పట్టి అమ్మ వారి కృపకు పాత్రు ల య్యారు. అనంతరం ఆలయంలో మహా మంగళహారతి గావించి అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్య వైశ్య సంఘం, వాసవి మాతృమండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరీ ఉత్సవ విగ్రహాన్ని గ్రామోత్సవం జరుపుతున్న దృశ్యం

జామియా మసీదు అనుబంధ సంస్థలు ఆధీనంలోనే పని చేస్తాయి

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా అనంతపురం పట్టణంలో ఉన్న జామియా మసీదు, అనుబంధ సంస్థలు వక్ఫ్‌బోర్డు ఆధీనంలోనే కొనసాగుతాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ షేక్ షిరీస్ బేగం, ఐపిఎస్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మాజీ ముతవల్లి షకీల్ షఫీ మస్జీదు బాధ్యతలను హైకోర్టు తమకు ఇచ్చినట్లు ఈ మేరకు సోషల్ మీడియాలో చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. అనంతపురం జామియా మసీదు, అనుబంధ సంస్థల విషయంలో వక్ఫ్ బోర్డుకు అందిన ఆరోపణలపై విచారణ జరిపి, కెఎం.షఫీ వుల్లా, షకీల్ షమీమ్ పది రోజులపాటు సస్పెండ్ చేసి ఉన్నారని వివరించారు. ఈ విషయమై మాజీ ముతవల్లిలు కెఎం.షఫీవుల్లా, షకీల్ షఫీలు హైకోర్టులో రిట్ పిటీషన్ వేయగా కోర్టు వారికి రీజనబుల్ అవకాశము కల్పిస్తూ రిట్టును డిస్మిస్ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం పట్టణంలో ఉన్న జామియా మసీదు, అనుబంధ సంస్థలు వక్ఫ్‌బోర్డు ఆధీనం లోనే కొనసాగుతాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ షేక్ షరీష బేగం, ఐపిఎస్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మాజీ ముతవల్లి షకీల్ షఫీ మస్జీదు బాధ్యతలను గౌరవ హైకోర్టు తమకు ఇచ్చినట్లు ఈ మేరకు సోషల్ మీడియాలో చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. అనంతపురం జామియ మసీదు, అనుబంధ సంస్థల విషయంలో వక్ఫ్ బోర్డుకు అందిన ఆరోపణలపై రెగ్యులర్ విచారణ కొనసాగుచున్నదన్నారు. ఈ నేపథ్యంలో సస్పెండ్‌లో ఉన్న ముతవల్లిలు గౌరవ హైకో ర్టును ఆశ్ర యించగా హైకోర్టు కేవలం, ఎంక్వైరీ కొరకు రీజనబుల్ ఆ పర్చునిటీ మాత్రమే కల్పిస్తూ వక్ఫ్ బోర్డుకు రెమిటెడ్ బ్యాక్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిందని వివరించారు. ఈ క్రమంలో వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారి మే 4న విచారణకు హాజరవ్వాల్సిందగా మాజీ ముతవల్లిలకు నోటీసులు జారీ చేశారన్నారు. ముతవల్లిలు దాన్ని చెప్పకుండా గౌరవ హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పునిచ్చినట్లు ఆ సత్య ప్రచారం చేసుకో వడం ఆమోదయోగ్యం కాదన్నారు. డైరెక్టు మానేజ్‌మెంట్‌లో వక్ఫ్ స్వాధీనంలో ఉన్న జామియా మసీదు అనుబంధ ఆస్తుల విషయాల్లో జోక్యం చేసుకుంటే చట్టపరంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు.

మే 1న కార్మిక దినోత్సవం 5న కార్ల్ మార్క్స్ జయంతిని ఘనంగా జరుపుకుందాం - సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

మే ఒకటిన ప్రపంచ కార్మిక దినోత్సవం 5న కార్ల్ మార్క్స్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మీడియాకు ఓ ప్రకటన విడు దల చేశారు. ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు తమ రక్తాన్ని చిందించిన రోజు మే డే అన్నారు. కార్మికుల రక్తతర్పనతో ఎర్ర జెండా పునీతమైందన్నారు. ప్రపంచ కార్మికులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆ క్రమంలోనే మే 5న ప్రపంచ మేధావి క్లార్ క్స్ జయంతిని నిర్వహించుకోవాలన్నారు. మే 9న ఫాసిజం ఓడిపోయిందని ఇలాంటి మహత్తర ఘట్టాలను ప్రజలకు గుర్తు చేసి వారిని చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నా యని తద్వారా ప్రజలు అన్ని విధాలా నష్టపోయారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మూడిం తలు గా పెరిగాయన్నారు. అదానీ కంపెనీ లపై అవె ఎరికా హిండెన్ బర్గ్ పరిశోధన సంస్థ అధ్య యన ం చేసి నివేదిక బహిర్గతం చేఇసన అనం తరం 16 లక్షల కోట్ల రూపాయలు ఆవిరయ్యాయ న్నారు. దీంతో అటు పార్లమెంటులోను ఇటు రాజ్య సభలోను ప్రతిపక్ష పార్టీలు జాయింట్ పార్లమెంటరీ కమిటీలు వేయాలని డిమాండ్ చేశారన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలలను ఎండగట్టాలన్నారు. మేడే స్ఫూర్తిగా ఐక్య కార్యచరణ రూపొందించుకుని అన్ని నియోజకవర ఆగలు, మండలాలు గ్రామీణ ప్రాంతాల్లో సిపిఐ, ఏఐటి యుసి సంయుక్త ఆధ్వర్యంలో సభలు సమావేశాలు, ర్యాలీల నిర్వహి ంచాలని, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న జాఫర్

పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సకాలంలో వేతనాలు అందించాలని కోరుతున్న కార్మికులు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అదే విధంగా సకాలంలో వేతనాలు అందించాలని పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డిని కార్మికులు కోరుతున్నారు.అదే విధంగా ఆరు నెలలుగా వారికి అందించలసిన షోపులు,ఆయిల్ ఆరు నెలలు గడుతున్న ఇంత వరకు అందించలేదని పంచాయితీ కార్మికులు గుసగుసలాడడం జరుగుతుంది.గత సంవత్సరం దసరా పండుగ సంబర్భంగా కార్మికులకు నిత్యవసర సరుకులతో పాటు పండేడు షోపులు,ఐదు వందల యంయల్ ఆయిల్ ఆరు డబ్బులు అందిం చారు. అప్పటి నుంచి ఇంతవరకు కార్మికులకు షోపులు కాని,ఆయిల్ అందిం చాలేదని పంచాయితీలో గుసగుసలాడుకోవడం జరుగుతుంది.నెలకు ఒక్కొక్క కార్మికుడికి ఒక లీటర్ ఆయిల్,రెండు షోపులు ఇవ్వాలి కాని ఇక్కడ మాత్రం ఒక్కొక్క కార్మికునికి ఐదు వందల యంయల్ ఆయిల్ డబ్బ ఆరు, బట్టల షోపులు ఆరు,సంతూరు షోపులు ఆరు అందివడం జరిగింది.ఆయిల్ పంపిణీలో కార్మికులకు కోత విధించడం జరిగింది. వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి గ్రామంలోని చెత్తను శుభ్రం చేయడంతో పాటు ఎక్కడైన మందులు,కుక్కలు చనిపోతే వాటిని శుభ్రం చేసి కార్మికులు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలు ఆనారోగ్యం పాల్ కాకుండా కాపాడుతున్న కార్మికులు వారి పని ముగిచిన తరువాత చేతులు శుభ్రం చేసుకుని వారి ఆర్యోగం కాపాడుకో వడానికి ఇచ్చే షోపులు,ఆయిల్ మాత్రం ఆరు నెలలు గడుస్తున్న ఇవ్వకపో వడం కార్మికులు మాకు షోపులు,ఆయిల్ ఎప్పుడు ఇస్తారో అని ఎదురు చూస్తున్నట్లు సమాచారం.అదే విధంగా నెలంతా పనిచేసిన వేతనం ఎప్పుడు పడుతుందో అని ఎదురు చూడాలసి వస్తుంది.ఎదుకంటే 10 లోపు పడాల్సిన వేతనాలు నెల గడిసి మళ్ళి నెల 20పైన వేతనాలను పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి పెడుతుడంతో కార్మికుల వేతనాలు 20పైన పడడం జరుగు తుంది. మార్చి నెలకు సంబందించి వేతనం ఏప్రిల్ 24వ తేదిన కార్మికుల అకౌంట్‌లో పడిన్నట్లు సమాచారం.మండలంలోని మిగతా పంచాయితీలో పని చేస్తున్న కార్మికులకు అందరికి వేతనాలు 10లోపు ఇవ్వడం జరుగుతు ంది.అదే విధంగా కార్మికులకు అందించే షోపులు,ఆయిల్ దసరా పండుగ రోజే ఒక లీటర్ ఆయల్ డబ్బలు పండేడు,,బట్టల షోపులు పండేడు, సంతూరు షోపులు పండేడు ఇవ్వడం జరుగుతుంది.కాని రుద్రంపేట పంచా యితీలోనే ఈ విధంగా ఎదుకు జరుగుతుందొ తెలియడం లేదని కార్మికులు గుసగుసలా డుకోడం జరుగుతుంది.మాకు ఇవ్వలసిన షోపులు,ఆయిల్ అందించి అదే విధంగా మాకు వేతనాలను సకాలం అందించాలని కార్మికులు కోరుతున్నారు.

మహాకవి శ్రీశ్రీ స్ఫూర్తి అనంతం

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తెలుగు సాహిత్యాన్ని తనదైన ప్రతిభావంత కవిత్వంతో మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు అందించిన స్ఫూర్తి అనంతమని పలువురు వక్తలు అన్నారు. శ్రీశ్రీ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో అనంత జిల్లా రచయితల సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహిత్య భారతి గౌరవాధ్యక్షులు డాక్టర్ పతికి రమేష్‌నారాయణ, అనంతరం జరసం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాకే శ్రీహరిమూర్తి, తోట నాగరాజు, తదితరులు శ్రీశ్రీ సాహితీ విశేషాలను పంచుకున్నారు. మహా ప్రస్తానం గ్రంథం జాతీయ కవిత్వంలోనే విలక్షణమైనదని వినూత్న శైలిలో సాగిన కవిత్వంతో తెలుగు సాహిత్యం జాతీయ స్థాయి అందుకుందన్నారు. దానిని ఎంతో మంది తర్వాతి తరం రచయితలు, కవులు కొనసాగించారన్నారు. అభ్యుదయ భావజాలమే లక్ష్యంగా సాగిని శ్రీశ్రీ సాహిత్యంను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సూఫీ కవి పండిట్ షేక్‌రియాజు ద్దిన్ అహ్మద్ ఆలపించిన మహాప్రస్తానం గేయ ఖండికలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయనను ఘనంగా సత్కరి ంచారు. అంతకుముందు మహాకవి శ్రీశ్రీ చిత్రపటానికి విశాలాంధ్ర బుక్ హౌస్ విశ్రాంత మేనేజర్ చెట్ల ఈరన్న, సాహిత్య భారతి వ్యవస్థాపకులు గుంటి మురళీకృష్ణ, సామాజిక సేవా కార్య కర్త సుంకర రమేష్, రాంభూ పాల్, కుమార్, సఫారీ రాజశేఖర్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

శ్రీశ్రీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అరసం సభ్యులు

భక్తిశ్రద్ధలతో పాలవేరు వీరనాగమ్మ మహోత్సవ పూజ కార్యక్రమం

ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు.గ్రామ పెద్దలు.

అనంతపురం రూరల్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు,గ్రామ పెద్దలు,ఆలయా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలవేరు వీరనాగమ్మ మహోత్సవ పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. మొదటీ రోజు,రెండరోజుపాలవేరు వీరనాగమ్మకు పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు,భక్తులు నిర్వహించారు. మూడొరోజు రాతి దూలం లాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందలో మొదటి విజేతకు రూ.1 లక్ష 20వేలువేలు,రెండొవ విజేతకు రూ.90 వేలు, మూడోవ విజేతకు రూ.65 వేలు,నాలుగొవ విజేతకు రూ.45 వేలు, ఐదొవ విజేతకు రూ.30 వేలు, ఆరొవ విజేతకు రూ.20 వేలు,ఏడవ విజేతకు రూ.15 వేలు, ఎనిమిదోవ విజేతకు రూ.13 వేలు,తొమ్మిదొవ విజేతకు రూ.10 వేలు, పదవ విజేతకు రూ.7 వేలు నగద బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పర పల్లి గ్రామ ంలోని పాలవేరు వీరనాగమ్మ ఉత్స వాలను ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి వారంలో కాని మే నెల రెండవ వారంలో భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా పాలవేరు వీరనాగమ్మ ఉత్సవా లను నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు బండి భాస్కర్,రాజేష్, ప్రకాష్, అంజి, నరసింహులు, రాము, కృష్ణంరాజు, కిష్ట,శివారెడ్డి,శీన,చింటు,చిన్నూ తదితరులు పాల్గొన్నారు.

పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు

విఆర్ఓ మల్లేశ్వరిని పరామర్శించిన ఎంపిడిఓ ప్రభాకర్

పామిడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని గుప్తాకాలనీ సచివాలయ విఆర్ఓ మల్లేశ్వరిని ఎంపిడిఓ ప్రభా కర్ పరామర్శించారు. సచివాలయ విఆర్ఓ మల్లేశ్వరి రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న ఎంపిడిఓ ప్రభాకర్ ఆదివారం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని ఆమెను పరామ ర్శిస్తూ ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. విఆర్ఓ మల్లేశ్వరికి ఎలాంటి ప్రాణా పాయం లేదని ఆమె ఆరోగ్యంగానే ఉన్నారని తెలియ జేశారు. ఆందోళన చెందవద్దని మేమంతా అండగా ఉంటామని ఎంపిడిఓ ప్రభాకర్ విఆర్ఓ మల్లేశ్వరికి భరోసా కల్పించారు.

హాస్పటల్‌లో విఆర్ఓ మల్లేశ్వరిని పరామర్శిస్తున్న ఎంపిడిఓ

ఘనంగా వాసవి జయంతి వేడుకలు

శింగనమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండల పంనిధిలోని కొరివిపల్లి గ్రామంలో వాసవి మాత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని ఆర్య వైశ్య సంఘం వారు పెద్ద ఎత్తున హాజరై గ్రామంలో వాసవి మాత విగ్రహం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

వాసవి మాత

పూజలు నిర్వహిస్తున్న మహిళలు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవించవచ్చాని అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. ఆదివారం రుద్రంపేట పంచాయితీ పరిధీలోని చంద్రబాబు కోటాలలో పివికెకె కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్యంను ఏ విధంగా కాపాడుకోవచ్చునో ప్రజలకు అవగాహన కలిగే విధంగా కాలనీలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్‌తో కలిసి వారు గ్రామంలోని వీధుల్లో తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటు గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకుంటే ఎటువంటి రోగాలు రావన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్

వివాహానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని సలకం చెరువు గ్రామానికి చెందిన బంజల నాగమ్మ, బంజల కోనప్ప కుమారుడు మహేష్‌బాబు వివాహానికి ఆదివారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషకరమని, వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, పార్లమెంట్‌కోశాధికారి శ్రీనివాస్‌గౌడ్, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి బ్యాళ్ల సుదర్శన్ జనగాని శివ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వివాహవేదికకు అనూహ్య స్పందన

ఉచిత వివాహ పరిచయవేదికపై బలిజ సంఘం నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో జివిఆర్ బలిజ కుల ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఆదివారం నగరంలోని బాలాజీ ప్రార్థనామందిరంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు పామురాయి వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎలాంటి కమీషన్లు, లాభాపేక్ష లేకుండా వధూవరులకు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు బళ్లారి వెంకటరాముడు, ఉపాధ్యక్షులు నగేష్, ప్రధాన కార్యదర్శి పున్నం విజయభాస్కర్, ట్రెజరర్ కోనేటి సాయిప్రసాద్, సభ్యులు నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం-అపార నష్టం..!

- ఎకరాకు 10 లక్షల పంట నష్టపరిహారం ఇవ్వాలి - గొందిరెడ్డిపల్లి అరటి తోట రైతులను ఆదుకోవాలి - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున..!

రాప్తాడు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

శుక్ర, శని వారాలలో కురిసిన అకాల వర్షాలకు అరటి తోట నేలకు ఒరిగి పూర్తిగా దెబ్బతి నడంతో రైతులు తీవ్రంగా నష్టపో యారు. తక్షణమే నష్టాల గణాం కాల పూర్తి వివరాలను సేకరించి, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని జిల్లా సహాయ కార్యదర్శిచిరుతల మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షాలతో నష్టపోయిన అరటి త

04ATP30_04ATP30.qxd 30-04-2023 PM 11:10 Page 1

జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ దేశానికే గర్వకారణం

- ఎమ్మెల్యే వైవీఆర్, ఏడిసిసి బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత - ఎడ్లపల్లి, రామగిరి సచివాలయ భవనాల ప్రారంభం

పామిడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సచివా లయ వ్యవస్థ దేశానికే గర్వకారణం అని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత పేర్కొ న్నారు. మండల పరిది లోని ఎడ్లపల్లి, రామగిరి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామసచి వాలయాల భవనాలను ఆదివారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్స న్ లిఖితతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జాతి పిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించి స్వర్గీయ వైఎస్ ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచవాలయ వ్యవస్థను రూపొం దించి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని తెలియజేస్తూ ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. రాష్ట్రాబి. వృద్ధి, ప్రజా సంక్షే మమే లక్ష్యంగా ముందుకెళ్తున్న జగన్మో హ న్‌రెడ్డి అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి చేయూతనను అందిస్తూ మార్గ దర్శకులుగా మారారని అందు వల్ల రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి ఆయనను మరోసారి ముఖ్యమం త్రిగా చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. అంతకుముందు వారికి ఆయాగ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలుకు తూ సత్కరించారు. ఈకార్యక్ర మంలో ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామి డి వీరాంజనేయులు, ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధు సూద న్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, రూరల్ కన్వీనర్ పాళ్ యం నారాయణరెడ్డి, ఆయాగ్రామాల సర్పంచులు వెంక టరమణమ్మ, లక్ష్మిదేవి, ఎంపిడిఓ ప్రభకర్, ఈఓఆర్‌డి శశికల, పంచాయ తీరాజ్ డిఈ మురళీధర్, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ షామీర్, సచివా లయ కన్వీనర్లు బిబిఎస్ ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డి, నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, రమ ణారెడ్డి, జోజోడే కుమార్, హరినాథ్‌రెడ్డి, కాయల మహేష్, మజ్జిగ రాజశేఖర్, సోమశేఖర్, తిప్పారెడ్డి, లక్ష్మినారాయణ, నాగేశ్వర్‌రెడ్డి, సుధాకర్, యుగంధర్‌రెడ్డి, రసూల్, అంజి, ఫకృద్దీన్, శేఖర్, ఓబ య్య, శ్రీనివాసరెడ్డి, వాలంటరీలు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న వైవీఆర్, లిఖిత

ఏడిసిసి బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ వీరాకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

తల్లిదండ్రులు, విద్యాసంస్థలే కీలకం

- ఘనంగా లోటస్ పబ్లిక్‌స్కూల్ ప్రారంభం

హిందూపురం,
ఏప్రిల్ 30 ప్రభాతవార్త

విద్యార్థులు జాతిగర్వించేలా యదగాలంటే తల్లిదండ్రులు, విద్యాసంస్థలు ప్రధాన భూమిక వహించాల్సి వుంటుందని సువర్ణభారతి విద్యాసంస్థల గ్రూప్ చైర్మన్ బి.నీలకంఠారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హిందూపురం కొల్లకుంట సమీపంలో సువర్ణభారతి విద్యాసంస్థల నుండి నాల్గవ సంస్థగా లోటస్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసిన క్రమంలో అట్టహాసంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. చైర్మన్ నీలకంఠారెడ్డి, కార్యదర్శి అనిల్‌కుమార్, తదితరుల నేతృ త్వంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్‌కె యూనివర్సిటీ ప్రొఫెసర్ నాగభూ షణరాజు, గుత్తి గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ రఘునాథరెడ్డి విచ్చేశా రు. ప్రొఫెసర్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నాణ్యతతో కూడిన విద్యాభ్యాసం ఎంతో కీలకమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలో నిర్మాణాత్మకంగా విద్యను అభ్యసిస్తే తద్వారా వారి భవిష్యత్తే కాకుండా ఉత్తమ దేశపౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. రఘునాథరెడ్డి మాట్లా డుతూ చైర్మన్ నీలకంఠారెడ్డి వ్యక్తిత్వం ఎంతో గొప్పదని కొనియాడుతూ ఉదాహరణలతో వేదికపై వివరించడంతో హర్షధ్వానాలు వ్యక్త మయ్యాయి. సమావేశంలో నీలకంఠారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం భారత దేశం జనాభా ప్రపంచంలోనే నెంబర్-1గా దాదాపు 140 కోట్ల జనాభాతో నిలిచిందని ఇది మనకు వరమా లేక శాపమా అంటూ ప్రశ్నించారు. బాధ్యతతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచి పెద్దచేస్తే అంతే బాధ్య తగా విద్యాసంస్థలు పనిచేసినప్పుడే ఉత్తమపౌరులుగా నిలుస్తారన్నారు. ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, తదితర ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి ఖ్యాతి తెస్తారన్నారు. తమ విద్యా గ్రూపు సంస్థల నుండి నాల్గవ సంస్థగా లోటస్ పబ్లిక్ స్కూల్ ప్రారంభించామని ఎక్కడా కూడా లాభా పేక్ష ప్రధానం కాకుండా సామాజి కబాధ్యతగా తీసుకుని విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామన్నారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఉత్తమ విద్యాబోధన ఒక సవాల్ లాంటిదని దానిని స్వీకరించిన సువర్ణభారతి సంస్థలు అత్యుత్తమ విద్యాబోధనతో సత్తా చాటుతోందని వివరించారు. సంస్థ చైర్మన్ అంకితభావానికి అనుగుణంగా తామంతా కలిసి ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ కోశాధి కారి రవీంద్రనాథ్‌రెడ్డి, డైరెక్టర్ ప్రజిత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సూర్య నారాయణ, ప్రియగంగాధర్, సీనియర్ నాయకులు జెఇ వెంకటస్వామి, మా జీ ఎమ్మెల్యే గని, విద్యార్థుల తల్లిదం డ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సంస్థ చైర్మన్ నీలకంఠారెడ్డి

అనిల్‌కుమార్ ప్రసంగం దృశ్యం

వాల్మీకుల ఎస్‌టి పునరుద్ధరణ తెదేపాతోనే సాధ్యం

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వాల్మీకుల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నారని, వాల్మీకు ఎస్‌టి పునరుద్ధరణ చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తచెరువులో వాల్మీకి సాధికారత కమిటీ కార్యదర్శి బండ్లపల్లి రాజు ఆధ్వర్యంలో వాల్మీకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున వాల్మీకి నాయకులు సోదరులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, వాల్మీకుల సంక్షేమం, అభివృద్ధి కోసం తెదేపా ఎన్నో పదవులు, అభివృద్ధి పథకాలను చేపట్టిందని, ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టినప్పటి నుండి అన్ని కులాలను, వరాలను మోసం చేస్తూ వస్తున్నారన్నారు. నాలుగు సంవత్సరాలుగా మొద్దు నిద్ర వహించి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వాల్మీకులను మరోసారి మోసం చేయాలనే కుట్రతో నామమాత్రపు జీవోలతో కాలయాపనచేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో ఎంపిల బలం మీకుందని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వాల్మీకుల ఎస్‌టి పునరుద్ధరణ కోసం పాటుపడాలన్నారు. రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెంచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని, సామాన్య ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని, ఈయన సంక్షేమాల పేరుతో పది రూపాయలు ఇచ్చి నూరు రూపాయలు లాక్కుంటున్నారన్నారు. తాత్కాలిక పనులే తప్ప శాశ్వతమైన పనులు రాష్ట్రంలో ఎక్కడా చేపట్టలేదని, రాష్ట్రంలో జరగబోయే 2024 ఎన్నికల్లో మనమంతా కలసికట్టుగా పని చేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడును తిరిగి సిఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సాదికారత కమిటీ ఛైర్మన్ బోయ రామాంజినేయులు, వెంకట గారిపల్లి సర్పంచ్ లక్ష్మిదేవి, ఓబులేసు, కప్పలబండ సర్పంచ్ పెద్దన్న, కొడపగానిపల్లి శివ, చేపల సంఘం మాజీ ఛైర్మన్ సుబ్బరాయుడు, రిటైర్డ్ టీచర్ సుబ్బరాయుడు, చెన్నయ్య, ఆటో చంద్ర, లింగమయ్య, మైల సముద్రం రామకృష్ణ, లోచర్ల బాబు, కిష్ట, ఇరగంపల్లి, వెంకట నారాయణ, నారేపల్లి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలోకి 20 కుటుంబాల చేరిక : కొత్తచెరువు మండల కేంద్రంలోని వాల్మీకుల ఆత్మీయ సమావేశంలో వాల్మీకి సాధికారత కమిటీ సెక్రెటరీ బండ్లపల్లి రాజు అధ్యక్షతన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తచెరువుకు చెందిన ఇరంగంపల్లి శ్రీరాములు, వేటూరి నారాయణ స్వామి, రామకృష్ణ, ఎన్ఎన్.కేశవ, కె.అంజమ్మ, సాయమ్మ, కూరగాయల లక్ష్మిదేవి, చిన్నరాయుడు, కొట్లపల్లి వెంకటరాముడు, లలిత, నారాయణమ్మ, తదితరులు వైసిపి నుండి టిడిపిలోకి చేరారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

గత ప్రభుత్వంలో ఇచ్చిన ఫేక్ పట్టాలను రద్దు చేయండి

- వాటి స్థానాల్లో సచివాలయాల ద్వారా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించండి
- జాయింట్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రూరల్ మండలంలో గత ప్రభుత్వంలో అధికారాన్ని అడుపెట్టుకుని టిడిపి నాయకులు ఫేక్ పట్టాలు పొందారు. ఆ పట్టాలన్ని ంటిని రద్దు చేసి ప్రస్తుతం గ్రామ సచివాలయం ద్వారా నిజమైన లబ్దిదారు లకు పట్టాలు ఇవ్వాలని రాప్తాడు శాసనసభ్యుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆది వారం అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. పరిటాల సునీత మంత్రిగా ఉన్న సమయంలో బినామీ పేర్లతో టిడిపి వారు పట్టాలను తీసుకున్నారు. ఉప్పరపల్లి, కురుగుంట, రాచానపల్లి, సోమలదొడ్డి, ఇటుకలపల్లి, అక్కంపల్లి, కొడిమి పొలాల్లోని సర్వే నెంబర్లలో నూ వేలాది మందికి ఫేక్ పట్టాలిచ్చారు. వాటిని ఈ రోజు టిడిపి చోటా నాయకులు పేదలకు లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారు అని ఎమ్మెల్యే ఆరోపిస్తున్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో దాదాపు 6వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు అవసరం ఉంది. వారంతా స్థలాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆక్రమణలు తొలగించి అక్క డ సచివాలయాల ద్వారా నిరుపేదలకు ఇళ్ల పట్టాలిప్పిస్తే తాము ఇళ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చెబుతున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారిలో చలనం లేదని, ఇటీవైనా ఫక్త్ పట్టాలను రద్దు చేయండి లేదా.. వంక పోరంబోకు స్థలాలను ఆక్రమించుకుని పేదలు ఇళ్లు నిర్మించుకుంటారని వైఎస్ఆర్ సిపి నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరిక చేశారు. ఆత్మకూరు మండలం బి.యాలేరులో ఫేక్ పట్టాలను రద్దు చేశారు. ఇక్కడ గత ప్రభుత్వంలో అనర్హులకు పట్టాలిచ్చారు. ఇప్పుడు వాటిని రద్దు చేశారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలిప్పిస్తామని ఎమ్మెల్యే చెప్పినట్లు నాయకుడు చందు చెప్పాడు.

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మోడీ తాన అంటే జగన్ తందాన అంటున్నాడు..!

- ఇద్దరిని గద్దె దించేందుకు లౌకికవాదులందరూ ఒక్క తాటిపైకి రావాలి - మోదీ పాలనలో అచ్చేదిన్ ప్రజలకుకాదు అదానీ, అంబానీలకు వచ్చాయి - ప్రచార భేరి ముగింపు బహిరంగ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

ఉరవకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ప్రధాని మోడీ తాన అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తందాన అంటూ ఆయన అడుగులకు మడుగుతొత్తుతున్నాడని ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న ఈ ఇద్దరినీ గద్దె దించడానికి ప్రజాతంత్ర లౌకికవాదులంతా ఒక్క తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. 'మోడీని గద్దె దించండి దేశాన్ని కాపాడండి' అన్న నినాదంతో సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు నిర్వహించి ప్రచార భేరి సందర్భంగా ఆదివారం ఉరవకొండ పట్టణంలోని ప్రైవేటు బస్టాండ్ ఆవ రణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీపీఐ తాలుకా కార్యదర్శి మల్లి కార్జున, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రంగారెడ్డి అధ్యక్షత వహించారు. సభకు జాఫర్‌తోపాటు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బాలరంగయ్య, గిరి జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయలు తదితరులు హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ హక్కుల సాధనకై మరో స్వతంత్ర పోరాటం చేయాల్సి వస్తోందన్నారు.

ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు విలవిల లాడుతున్నారని నల్లధనం 80 లక్షల కోట్లను స్విస్ బ్యాంకు నుంచి రప్పించి ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పి మోడీ మోసం చేశాడన్నారు. మోడీ పాలనలో ప్రజలకు అచ్చేదిన్ రాకపోగా కార్పొరేట్ దిగ్గజాలు అదానీ, అంబానీలకు వచ్చాయని వారి సంపద అనూహ్యగా పెరిగి ప్రపంచంలో నంబర్ వన్ కూబేరులుగా నిలుస్తున్నారన్నారు. దేశంలో కులం, మతం, ప్రాంతం పేరుతో దాడులు జరుగుతున్నాయని ఆదివాసీలు, ముస్లీంలు, దళితులకు రక్షణ కరువైందన్నారు. దేశంలోకి బహుళజాతి కంపెనీలకు ఎర్రతివాచి పరిచి ఆహ్వానిస్తూ దేశ సంపదను కొల్లగొట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. ప్రభుత్వ రంగ సం స్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని 3 లక్షల కోట్ల రూపాయలు విలువైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేవలం 30వేల కోట్లకు అదానీకు కట్టబెట్టేందుకు మోడీ కుట్ర చేస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అడ్డుకోలేకపోతున్నా రన్నారు. 151 మంది ఎమ్మెల్యేలు, 32 మంది ఎంపీలు ఉండి కూడా జగన్ తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను మోడీవద్ద తాకట్టుపెట్టాడని విమర్శించారు. రాష్ట్రంలో దశలవారిగా మద్యనిషేదం అమలు చేస్తామన్న జగన్ నేడు దాని ఊసే ఎత్తకుండా ఏడాదికి మద్యం అమ్మకాల ద్వారా 25వేల కోట్లు ఆదాయం పొందుతున్నాడన్నారు. వై.ఎస్. వివేకా నందరెడ్డి హత్య కేసులో నిందితులైన తన బాబాయ్ భాస్కర్‌రెడ్డి, సోదరుడు అవినాష్‌రెడ్డిలను కాపాడుకోవడానికి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నాడుగాని రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీ ల అమలు గూర్చి అడగడంలేదని విమర్శించారు. జగన్‌కు రాయలసీమను సస్యశామలంచేసే హంద్రీనీవా గుర్తుకు రాదని, సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని మండిపడ్డారు. మోడీ, జగన్‌లను ఇంటికి సాగనంపడమే మన ముందున్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయ కులు కేశవరెడ్డి, కృష్ణమూర్తి, కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున, ఆయా పార్టీల నాయకులు ఎస్.శివన్న, మనోహర్, గోపాల్, చెన్నరాయుడు, పార్వతీ ప్రసాద్, సుల్తాన్, రమేష్, నారాయణమ్మ, జ్ఞానమూర్తి, విరుపాక్షి , తోపుడుబండ్ల సంఘం నాయకులు చక్రధర్, గంగాధర్, విద్యార్థి సంఘాల నాయకులు సిద్దార్థ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

హాజరైన సీపీఐ, పీపీఎం శ్రేణులు, ప్రజలు

గాన గంధర్వునికి ఉపాధ్యాయుల స్వర నివాళులు

నివాళులు అర్పిస్తున్న డీఈఓ ఎం.సాయిరామ్

హాజరైన ఎంఈఓలు, హెచ్ఎంలు, టీచర్లు

పాటలు పాడుతున్న డీఈఓ ఎం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

నగరంలోని లలిత కళా పరిషత్‌లో ఆదివారం సాయంత్రం గాన గంధ ర్వుడు ఎస్పి బాలసుబ్రహ్మణ్యంకు స్వర నివాళి కార్యక్రమం నిర్వహిం చారు. మొదట అనంతపురం డీఈఓ ఎం.సాయిరామ్ ఎస్పీ బాలసుబ్ర హ్మణ్యంకు నివాళులర్పించారు. స్వర్గీయ ఎస్‌పి.బాలసుబ్రహ్మణ్యం పాడిన అత్యంత జనాధరణ పొందిన సీనీ గీతాలను ఆలపించి స్వర నీరాజనం అర్పించారు. 28 పాటలలో దాదాపు పది పాటలు జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్ర మంలో విద్యా శ్రాఖ ఏసీ గోవింద నాయక్, కళాశాల అధ్యాపకులు ఎస్ ఎల్ఎన్ ప్రసాద్, అనంత ఉపాధ్యాయ కళా సమితి అధ్యక్షులు బాలా మురళ కృష్ణ, కార్యదర్శి రామాంజి, ఉపాధ్యాయ కళాకారులు వివేకానంద, చంద్రమౌలి, శ్రీదేవి, విజయల క్ష్మి, ప్రధానో పాధ్యాయులు చంద్ర శేఖర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువయ్యే పాలనలో ధ్రువతార పీఎం

- మన్ కీ బాత్ కార్యక్రమంలో ఎంపి తలారిరంగయ్య

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

.ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపట్టినటువంటి అనంతపురంలోని రేడియో స్టేషన్‌లో ఆదివారం మాంకీబాత్‌కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి తలారి రంగయ్య, స్థానిక అంగన్‌వాడీ స్కూల్‌లో పిల్లలు పెద్దలు ఎంతో శ్రద్ధగా ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టినటువంటి మాంకీబాత్ కార్యక్రమం 100 ఎపిసోడ్ పూర్తవుతున్న కార్యక్రమంలోభాగంగా ఈ సందర్భంగా ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. దేశ ప్రధాని దేశ వాసులతో రేడియో మాధ్యమం ద్వారా స్వయంగా ముచ్చటించే ఈ కార్యక్రమం శ్రోతులకు ఎంతో ఉపయోగకరమని టివి ప్రసారాలు చూసే వీక్షకులకు ఎంతో చేరువైందన్నారు. దీనికి సంబంధించిన గణాంకాలు ఒక్కసారి పరిస్థితి ఇప్పటి వరకు ఈ కార్యక్రమం 100 కోట్ల మంది ప్రజల ఒక్కసారైనా రేడియోలో వినడం టీవీ లో చూడటం జరిగిందని తెలిపారు. ప్రతి నెలా 23 కోట్ల మంది ఆదరిస్తున్నారని తెలిసినంతోషం వేసిందని చెప్పారు. 2014 అక్టోబర్ 3 న విజయదశమి నాడు ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రతి నెలా నిర్విరామంగా కొనసాగుతూ ఉండడం అద్భుత విషయమని ఆయన తెలియజేశారు. చాలా విభిన్న అంశాలు తెలియజేయడం సామాన్యులు సాధించే విజయాలు గొప్ప వ్యక్తుల కలలు చేతి వృత్తుల సేవా కార్యక్రమాలు ప్రభుత్వ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇలా అనేక అంశాలు ఈ కార్యక్రమని ప్రజలకు మరింత దగ్గర చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా ఎంపి తలారిరంగయ్య కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

రెండు మూడు రోజుల్లో విచారణ నివేదికను కమీషనర్‌కు పంపుతాం

- రథం మరమ్మతుల ప్రతిపాదనలు, దాతల విరాళాల రికార్డులు కోరాం
- దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు

ఉరవకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మరమ్మతుల సమయంలో శ్రీ లక్ష్మినరసింహస్వామివారి పురాతన రథం కూలిపోయిన ఘటనపైన, అన్నదానానికి విరాళాలు ఇచ్చిన భక్తులకు రసీదులు ఇవ్వకుండా భక్తులకు నాశిరకమైన భోజనం పెడుతున్నారని దాతలు చేసిన అందోళన అంశాలపై సమగ్ర విచారణ నివేదికను రెండు, మూడు రోజుల్లో దేవాదాయశాఖ రాష్ట్ర కమీషనర్‌కు పంపడం జరుగుతుందని దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు తెలిపారు. దేవాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ రెండు ఘటనలపై ఆయన ఆదివారం మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంకు చేరుకొని ఉరవకొండ, అనంతపురం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్లు రామతులసి, లక్ష్మినారాయణతో కలిసి విచారణ నిర్వహించారు. అనంతరం జిల్లా ఏసీ రామాంజినేయులు విలేఖరులతో మాట్లా డుతూ రథం మరమ్మతులకు పరిపాలన అనుమతులు కోరుతూ ఆర్జేసీకు రాసిన లేఖ, పని అంచనా వివరాలు అందించాలని ఆలయ ఈఓకు సూచించామన్నారు. కొత్త రథం తయారీకు జరిగిన టెండర్లలో సింగల్ టెండర్ రావడంతో రద్దు చేసిన విషయంతోపాటు భక్తులు అన్నదానం, రథం తయారీ, ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలకు భక్తులు ఇస్తున్న విరాళాల రసీదు పుస్తకాలు, దాతల వివరాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, డిపాజిట్ల వివరాలు సమర్పించాలని ఈఓ విజయ్‌కుమార్‌కు సూచించడం జరిగిందన్నారు. రికార్డులు అందిన తరు వాత వాస్తవ పరిస్థితులను వివరిస్తూ నివేదికను కమీషనర్‌కు పంపుతామన్నారు. భక్తుల మనోభావాలు దెబతిన కుండా రథోత్సవం రోజు ఇతర ప్రాంతాల నుండి రథాన్ని తెచ్చి రథోత్సవం నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలపైన ఈఓ, అర్చకులతో చర్చించామని తెలిపారు. కాగా విచారణ సమయంలో అక్కడికి వెళ్లిన చుటుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు రథం కూలి పోవడం, విరాళాల విషయంలో జరుగుతున్న అక్రమా లపైన పకడ్బందీగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తూతూమంత్రంగా విచారణచేసి చేతులు దులుపుకుంటామంటే సహించేది లేదని అధికారులకు స్పష్టం చేసినట్లు సమాచారం. దాదాపు 600 సంవత్సరాల చరిత్ర కల్గిన రథం కూలి పోవడం అరిష్టమని ఈ విషయాన్ని ఆషామాషీగా తీసుకోవద్దని కోరినట్లు తెలిసింది.

మాట్లాడుతున్న దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు

రథాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఇంటి వద్దకే బియ్యం పంపిణీ కార్యక్రమం

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్,
ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర పౌరసరఫరాల కమీషనర్ నుండి వచ్చిన ఆదేశాల మేరకు తెల్లకార్డుల లబ్దిదారులందరికి ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం, నిత్యావసరసరుకులు లబ్దిదారుని ఇంటి వద్దనే సరఫరా చేస్తారని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ నియామకాల ప్రకారం మే నెలలో జొన్నలు, రాగులు, చక్కెర కూడా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

పలు వివాహాలకు హాజరైన తోపుదుర్తి చందు

వివాహాలకు హాజరైన తోపుదుర్తి చందు

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలో పలు వివాహ కార్యక్రమాలకు వైసీపీ నాయకులు తోపుదుర్తి చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు.

గుత్తిలో వివాహానికి హాజరైన అతిరథులు

గుత్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని స్పందన ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా పట్టణ కన్వీనర్ హ